12.6.1998 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 70 సంచిక: 24 విడిప్రతి రూ. 2.00లు Phone: 327354 Regd. No. HNL 48

# జమీన్‌రైతు


**ప్రశాంత వాతావరణంలో ఇండ్ల ప్లాట్లు**

నెల్లూరు టౌన్ గాంధీబొమ్మ సెంటర్ నుండి కేవలం 2 కి.మీ. దూరంలో ప్రశాంతతకు పేరుచెందిన బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియాలో, అతిత్వర లో ప్రారంభంకానున్న 200 ft బైపాస్‌రోడ్డుకు ఆనుకొని స్వచ్ఛమైన మంచి నీరు, కరెంటు వసతికలిగి వెంటనే ఇల్లు కట్టుకొనుటకు వీలైన ఇండ్ల ప్లాట్లు అందుబాటు ధరలలో అమ్మకమునకు (కొద్దిప్లాట్లు మాత్రమే) కలవు.

సంప్రదించండి : ☎ 329536

**నెల్లూరు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్స్**

Opp : శాంతి స్వీట్‌హోమ్, విజయమహల్ సెంటర్, నెల్లూరు - 1.


స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# చంద్రబాబు దెబ్బకు కాంగ్రెస్ బిత్తరపోయింది!

**ఉప ఎన్నికల ఫలితాలతో సిపిఎం, సిపిఐలలో దిగులు; కాంగ్రెస్ నేతలలో గుబులు**

ఉప ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని సమూలంగా మార్చి వేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఆత్మ విశ్వాసాన్ని, రాజకీయ ప్రతిష్ఠను అపరిమితంగా పెంచాయి. సాధారణ ఎన్నికలు కనుచూపు మేరలోకి వచ్చేసిన సమయంలో జరిగిన ఉపఎన్నికలు కాబట్టి, వీటిపట్ల రాజకీయ వాదులలో ఆసక్తి ఏర్పడడం సహజం. ప్రజల మనోభావాలు అంచనా వేసుకోవడానికి శాంపిల్ సర్వే లాగా భావించారు వీటిని. అయితే ప్రజలు మాత్రం అన్ని అంచనాలను, అందరి అభిప్రాయలను తారుమారు చేశారు. నాలుగింట మూడు స్థానాలలో గెల్పించడమే కాక, గెల్చిన ప్రతి స్థానంలోనూ తెలుగుదేశం పార్టీకి అనూహిత మెజారిటీలు చేకూర్చడం పరిశీలకులను దిగ్ర్భమ పరచింది. ఓడిన మెట్‌పల్లిలో తేడా చాలా స్వల్పం. అదీ - బిజెపి స్వతంత్రంగా పోటీ చేసింది కాబట్టి కాని, లేకుంటే అక్కడా వాతికవేల మెజారిటీతో గెల్చివుండేవాడు తెలుగుదేశం అభ్యర్థి.

చంద్రబాబు నాయుడైనా ఈ దిగ్విజయం వూహించి వుంటాడా అన్నది సందేహం. పార్లమెంట్ ఎన్నికలలో క్లిష్టమైన ప్రతికూలతలు ఎదుర్కొన్న తర్వాత - ఉప ఎన్నికలలో గెలుపు సునాయాసంగా లభిస్తుందని ఆయనైనా ఎట్లా వుహిస్తాడు చెప్పండి? అందులోనూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత చంద్రబాబు తీసుకొన్న పలు నిర్ణయాలు తెలుగుదేశం పట్ల ప్రజలలో వ్యతిరేకత పెంచిందన్న అభిప్రాయంతో అన్నీ పార్టీల అభ్యర్థులూ ప్రచారంలోకి దిగారు. బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం వల్ల మైనారిటీ వర్గాలలో తెలుగుదేశం పట్ల అయిష్టత ఏర్పడిందని; విచ్చలవిడిగా బ్రాందీ షాపులు అనుమతించడంతో మహిళలలో ఏహ్యభావం ప్రబలిందని ఒక అభిప్రాయం వుండింది. ఇంకొక ప్రక్క పిసిసి అధ్యక్షుడిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నియామకంతో కాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడిందని; ఎన్నికల ప్రచారంలో పార్టీ, యంత్రాంగం సక్రమంగా పని చేస్తుందని అంచనా వేశారు. అందువల్లే కనీసం రెండు స్థానాలలో గెలుస్తామన్న నమ్మకంతో వుండినారు కాంగ్రెస్ నేతలు.

కాని ఆ అంచనాలు తలక్రిందులై పోయాయి. ఓటమి పరాభవం, తెలుగుదేశం అభ్యర్థులకు వచ్చిన మెజారిటీ ఓట్ల సంఖ్య చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారు. వారి కది పెద్ద షాక్.

ఎన్నికలలో చంద్రబాబు నాయుడును ఢీకొని గెలవడం సామాన్య విషయం కాదని ఈ ఫలితాలు నిరూపించాయి. ప్రజలలో అటువంటి అభిప్రాయాలున్నప్పటికీ, ఓట్లను మాత్రం తనకనుకూలంగా వేయించుకొనే విద్యలో ఆరితేరి పోయాడాయన. డబ్బు వెదజల్లి, రిగ్గింగ్ జరిపించి, ప్రభుత్వ యంత్రాంగాన్ని సమస్తాన్ని తన కనుకూలంగా మల్చుకొని, స్థానిక నాయకులను లోబర్చుకొని... ఇంకా ఎన్ని విద్యలు అవసరమో అన్నిటినీ ప్రదర్శించి, తనకున్న బలాలన్నింటినీ మోహరించి మరీ ఎన్నికలలో గెలుపొందడం చంద్రబాబుకు మంచినీళ్ల ప్రాయమై పోయింది.

రేపటి అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆయనిదే చాతుర్యం ప్రదర్శిస్తే తమ గతి ఏమిటన్న దిగులు ఇప్పుడు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ వంటి పార్టీలను ఆవహించి వుంది. ఫలితాలు ప్రకటించిన రోజు నుంచి వారందరూ డీలా పడిపోయి వున్నారు. చంద్రబాబు సమర్థత సంగతటుంచినా - బిజెపి, తెలుగుదేశం కలసి పోటీ చేస్తే తతిమా పార్టీలకు నిలువ నీడ దొరికేటట్లు కన్పించడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో కాని నిన్నటి ఉపఎన్నికలలో కాని ఈ రెండు పార్టీల ఓట్లు కల్పితే 50 నుంచి 60శాతం వరకు వారికే లభించాయి. బిజెపితో కలిస్తే నష్టపోయే మైనారిటీ ఓట్ల కంటే లాభంగా సమకూరే ఓట్లే ఎక్కువన్న అభిప్రాయానికి వచ్చేశారు తెలుగు నేతలు. రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదిరితే రేపటి ప్రభుత్వమూ తమదేనన్న ధీమా, విజయ గర్వం వారిలో తొణికిసలాడు తున్నాయి.

కొరవ ఆఖరి పేజీలో


**VR CHILDREN'S ACADEMY**

V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE - 524 001

(RECOGNISED BY GOVT. OF A.P.)





Our School Secured 100% Results in 7th Class, and Our Student J. SUPRAJA Secured 520 / 600

ADMISSIONS ARE OPEN

- BABY CLASS to 9th CLASS IN ENGLISH MEDIUM.
- COMPUTER LAB FACILITY WITH M.C.A. FACULTY.
- DANCE, KARATE AND YOGA FOR THE ALL ROUND DEVELOPMENT OF THE CHILD.

